నవభూమి
www.navabhoomi.in
6 | విజయవాడ
ఆదివారం
6,ఏప్రిల్ 2025

# రహదారులు అభివృద్ధికి చిహ్నాలు: మంత్రి అచ్చెన్న

**టెక్కలి-నవభూమి :** గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించే రహదారులు ఆ ప్రాంత అభివృద్ధికి చిహ్నాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం రూ.1.43 కోట్లతో నిర్మించనున్న టెక్కలి-భగవాన్‌పురం రహదారి పనులకు టెక్కలిలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎక్కడైనా కొత్తగా రోడ్డు నిర్మాణం పనులు జరిగాయా అని ప్రశ్నించారు. ఎప్పుడైనా రోడ్డు విస్తరణ పనులు జరిగాయంటే అది టీడీపీ హయాంలోనే సాధ్యమ న్నారు. అంబేద్కర్ జంక్షన్ నుంచి తొలుసూరుపల్లి రోడ్డు విస్తరణకు ప్రజలు సహకరిం చాలన్నారు. ఇప్పటికే ఉపాధి నిధులతో నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం చేపడుతు న్నామన్నారు. ఇంకా ఎక్కడైనా రోడ్లు అవసరమైనా ప్రాధాన్యతాక్రమంలో పూర్తి చేస్తా మన్నారు. భగవాన్‌పురం నుంచి టెక్కలి వరకు ద్విచక్రవాహనంపై వెళ్లారు. కార్యక్ర మంలో ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, టీడీపీ నేతలు కింజరాపు హరివరప్రసాద్, బగాది శేషగిరిరావు, పినకాన అజయ్‌కుమార్, ఎల్ఎల్ నాయకుడు, హనుమంతు రామకృష్ణ, మట్ట సుందరమ్మ, కోళ్ల లవకుమార్, కోళ్ల కామేసు, లాడి శ్రీనివాస్, దల్లి ప్రసాద్‌రెడ్డి, మామిడి రాము, దోని బుజ్జి తదితరులు పాల్గొన్నారు.మెరుగైన రవాణా సౌకర్యాల కల్పనే లక్ష్యంప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని



మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలి-అమలాపురం, శ్రీకాకుళం, విశాఖపట్నం లకు నూతనంగా మంజూరైన నాలుగు ఆర్టీసీ బస్సులను స్థానిక ఆర్టీసీ గ్యారేజ్‌లో శుక్రవారం ప్రారంభించారు. అనంతరం మంత్రి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు.

## మాజీ ఉప ప్రధాని జగజ్జీవన్ రాం జయంతి



**దెందులూరు ఏప్రిల్ 5 నవభూమి :**స్వాతంత్ర సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దళిత సంఘం జాతీయ నాయకులు స్వర్గీయ మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని కొల్లేరు లంక గ్రామాల తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు. కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి అన్నారు. శనివారం దెందులూరు నియోజకవర్గం లోని పైడి చింతపాడు గ్రామంలో దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పైడిచింతపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు ముంగర ఉమాదేవి జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలు లేసి నివాళులు అర్పించారు.

## జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ ప్రసాదరావులను పరామర్శించిన మాజీ మంత్రి ఆళ్ల నాని





**దెందులూరు ఏప్రిల్ 5 నవభూమి :**తెలుగుదేశం పార్టీ నాయకులు. పెదపాడు మండలం సత్యవోలు గ్రామానికి చెందినఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అత్త ఘంటా ప్రసాద్ రావు మాతృ మూర్తి శ్రీమతి ఘంటా అచ్చుమాంబ మృతి చెందిన నేపథ్యంలో ఏలూరు మాజీ ఎమ్మెల్యే. మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని గంట పద్మశ్రీ ప్రసాదరావులను పరామర్శించారు. ఇది వాళ్ళము చెందిన గంట అచ్చుమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆళ్ల నాని నివాళు లర్పించారు. పలువురు ప్రముఖులు గంటా ప్రసాద్ పద్మశ్రీ దంపతులను పరామర్శించే సానుభూతి తెలిపారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు



**దెందులూరు ఏప్రిల్ 5 నవభూమి :**దళితసేన రాష్ట్ర కార్యాలయం ఏలూరులో డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు సందర్భంగా దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవిప్రకాష్ ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ ఏలూరు జిల్లా దళిత సేన వర్కింగ్ ప్రెసిడెంట్ స్టాలిన్ ఏలూరు జిల్లా దళిత సేన ప్రధాన కార్యదర్శి పింగుల ఈదియా జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రవి ప్రకాష్ మాట్లాడుతూ దేశంలో తొలి దళిత ఉప ప్రధానిగా దళిత జాతి ముద్దుబిడ్డ డాక్టర్ జగజ్జీవన్ రామ్ 118వ జయంతి శుభాకాంక్షలు బడుగు బలహీన వర్గాల వారికి తెలియజేసి ప్రతి ఒక్కరు జగజీవన్ రామ్ చేసిన సేవలను గుర్తుంచుకు నీ ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

**పుల్లలచెరువు-నవభూమి :**పుల్లలచెరువుమండల కేంద్రంలో.పాస్టర్స్ ఫెయిత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేము మాణిక్యరావు అకాల మరణాన్ని చింతిస్తూ వారి సతీమణి వేము కుమారి కి అసోసియేషన్ తరపున పదివేల రూపాయలుఆర్థిక సహాయము. ఫెయిత్ అసోసియేషన్ అధ్యక్షుడు రావూరి ఆనందరావు ఉపాధ్యక్షుడు. యం.యేసొబు సెక్రెటరీబీ కృపారావు జాయింట్ సెక్రెటరీ వీరదాస్ సామేలు ఈసీ నెంబర్ బంకా అబ్రహం మరికొందరి దైవజనులు కలసి ఆర్థిక సహాయము అందజేశారు .



# ఆదర్శప్రాయుడు డా.బాబు జగ్జీవన్ రామ్

◆ ఎస్సీ ఎస్టీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం ◆ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**అనంతపురం, ఏప్రిల్ 05 : నవభూమి :**స్వాతంత్ర్య సమరయోధుడు డా.బాబు జగ్జీవన్ రామ్ అందరికీ ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ లో ఉన్న డిపిఆర్సి సమావేశ మందిరంలో స్వర్గీయ డా.బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి మహోత్సవములను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, రాష్ట్ర మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు. ముందుగా డా.బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా.బాబు జగ్జీవన్ రామ్ దేశానికి ఎన్నో రకాలుగా సేవలు అందించి మనందరికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఆయన ప్రభుత్వంలో ఎన్నో ఏళ్ళు మంత్రిగా పనిచేశారని, చిరకాలం దేశ సేవలో ఉన్నారని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఎంతో సేవ చేశారన్నారు. డా.బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య ఉద్యమం ముందు నుంచి మొదలుకొని ఎమర్జెన్సీ, బంగ్లాదేశ్ యుద్ధం లాంటి అన్ని ముఖ్యమైన వాటిల్లో ఆయన పేరు కనిపిస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీల సమస్యలను వింటామని, క్షేత్రస్థాయి నుంచి ఆయా సంఘాల సభ్యులు సమస్యలను తమకు తెలియజేస్తున్నారని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ ను నిర్వహిస్తామన్నారు. జిల్లాలో 89 శాతం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజిఆర్ఎస్) సమస్యలు పరిష్కారం అయ్యాయని, పీజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో రాష్ట్రంలో మన జిల్లా 6వ స్థానంలో ఉందన్నారు. కొన్ని సమస్యలు చాలా ఏళ్లుగా ఉన్నాయని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, రాబోయే రోజుల్లో స్వయంగా సమస్యలున్న వారి ఇంటికి వెళ్లి వాటిని పరిష్కారం చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో జెసి, ఆర్డీవోలు, తహసిల్దార్లకు ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ ను పరిష్కరించడంలో ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలియజేశామన్నారు. జిల్లాలో ఎక్కడైనా స్మశాన వాటికలు అవసరమైతే తెలియజేయాలని, వాటిని ఏర్పాటు చేసేలా చూస్తామన్నారు. జిల్లాలో ఎలాంటి పెండింగ్ లేకుండా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో నిర్వహిస్తున్నామని, అక్కడ పోలీస్ శాఖ తరపున కూడా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామన్నారు. "అనంత ఆణిముత్యాలు" కార్యక్రమం కింద ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, చదువులో నైపుణ్యం నుండి ఆర్థిక సహాయం కావాల్సిన వారి వివరాలు గుర్తించి తెలియజేయాలని, వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. జిల్లాలో సమస్యల పరిష్కారానికి అధికారులు, నాయకులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.అనంతరం "అనంత ఆణిముత్యాలు" ఎడ్యుకేషనల్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ కింద మొదటి సంవత్సరం హార్టికల్చర్ చదువుతున్న విద్యార్థిని ఏ.విజయలక్ష్మికి 25 వేల రూపాయలు, బ్యాంకు పరీక్షల కోచింగ్ కోసం విద్యార్థి డిఎన్.తరుణ్ కి రూ.10 వేలు, డిగ్రీ (బియస్సి) కాలేజ్ రెండేళ్ల ఫీజుకు సంబంధించి విద్యార్థిని డి.అనుషకు రూ.10 వేలు, బీబీఏ కాలేజ్ రెండేళ్ల ఫీజుకు సంబంధించి విద్యార్థి బి.రాజబాబుకు రూ.25 వేలు, సివిల్స్ కోచింగ్ కింద హాస్టల్ ఫీజు కు సంబంధించి విద్యార్థిని డిఆర్.గౌతమికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను జిల్లా కలెక్టర్ అందజేశారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పరమేశ్వర్, కొండన్న, ఈశ్వరయ్య, డివిఎంసి మెంబర్లు బిసిఆర్ దాస్, యల్లన్న, ఎంఎండి ఇమామ్, వివిధ దళిత సంఘాల నాయకులు నారాయణస్వామి, డి.కృష్ణమూర్తి, దాసరి ఆదినారాయణ, ఎం.ఓబులేసు, కేబి.మధు మాదిగ, సాకే శంకర్, సాకే చిరంజీవి, ఆర్డీఓ కేశవ నాయుడు, ఎస్డీసి ఆనంద్, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్ర రెడ్డి, సోషల్ వెల్ఫేర్ జెడి రాధిక, డిటీడబ్ల్యుఓ రామాంజనేయులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, తహసీల్దార్ హరికుమార్, ఆయా సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న

# మేదినరావుపాలెం గ్రామ సర్పంచ్

◆ రోజువారి కూలి అయినప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మేదిన రావు పాలెం గ్రామ సర్పంచ్ దంపతులు
◆ గ్రామంలో పలు చర్చిలకు. హిందూ దేవాలయాలకు ఆర్థిక సహాయం అందజేత





**దెందులూరు ఏప్రిల్ 5 నవభూమి :**రాజకీయాల్లో కొంతమంది ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి తర్వాత మాట నిలబెట్టుకొకుండా తప్పించుకు తిరుగుతూ ఉంటారు. అనేక హామీలు ఇచ్చి అమలు చేయని అనేక రకాల రాజకీయ నాయకులు ఇప్పటివరకు చూసుంటాం. కానీ పేదవాడైనప్పటికీ రోజువారి కూలి అయినప్పటికీ తమ గ్రామ అభివృద్ధికి సంక్షేమానికి ఎన్నికల్లో గ్రామస్తులకు ఇచ్చిన హామీలన్నిటిని ఎన్ని కష్టనష్టాలు వచ్చినా నష్టాలు వచ్చినా ఆర్థిక ఇబ్బందులు ఉన్న జీవనం సక్రమంగా కొనసాగించలేకపోయినా ఇచ్చిన మాటను మాత్రం నిలబెట్టుకున్నారు ఈ సర్పంచి దంపతులు. దెందులూరు మండలం మేదిన రావు పాలెం గ్రామానికి చెందిన నెలకు పదివేల రూపాయల వేతనంతో ప్రైవేట్ పనులు చేసుకునే మనుబోలు వెంకట దుర్గా కుమారి రాజు సర్పంచ్ దంపతులు సర్పంచ్ ఎన్నికల్లో అధికార వైఎస్ఆర్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కేటాయించ లేకపోయినప్పటికీ ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా దెందులూరు మండలం మేదిని రావు పాలెం గ్రామంలో సామాన్య వ్యక్తి రోజువారి కూలీ టిడిపి వైసిపి పార్టీలకు దీటుగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారు. నిత్యం తన గ్రామానికి ఏదో చేయాలని తపన ఆరాటం తో ఎన్నో సంవత్సరాలుగా విద్యా వైద్యం సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో మంచి పేరు సంపాదించారు. మే దన రావు పాలెం గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా మేదినరావుపాలెం పంచాయతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన మనుబోలు వెంకట దుర్గ కుమారి రాజులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ వచ్చారు. సర్పంచ్ లైన భార్య భర్తలు ఇద్దరూ తమ నెలవారి వేతనం ను ఎన్నికల్లో మేదిని రావు పాలెం గ్రామంలో రామాలయ అభివృద్ధికి సహకారం అందించాలని గ్రామస్తులు కోరడంతో రోజువారి పనికి వెళ్లి మూడు లక్షల రూపాయలను ఆ గ్రామస్తులకు అందించారు.రామాలయ అభివృద్ధికి ప్రహరీ గోడ నిర్మాణం జయించి టైల్స్ సైతం చేయించారు. దీంతోపాటు గ్రామంలో ఉన్న నాలుగు చర్చి గుడిలకు రూ పదివేల రూపాయలు చొప్పున 40 వేల రూపాయలను రోజువారి పని ద్వారా వచ్చే వేతనాన్ని అందించారు. నిత్యం గ్రామాభివృద్ధికి కృషి చేస్తూనే ఒక పక్క కష్టపడుతూ వారి జీవనాన్ని కొనసాగిస్తూ గ్రామ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా కృషి చేస్తూ గ్రామంలో పారిశుద్ధ్యం త్రాగునీరు మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వానికి సహకరిస్తూ గ్రామ అభివృద్ధి ఏకైక లక్ష్యంగా కుల, మత, పార్టీ ,వర్గాలకు అతీతంగా మేదినిరావు పాలెం గ్రామ సర్పంచ్ దంపతులు మనుబోలు వెంకట దుర్గ కుమారి రాజులు అందరి సర్పంచులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

# బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళులు

**నెల్లూరు,ఏప్రిల్ 5,(నవభూమి):**:నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 118వ జయంతి వేడుకలను సాంఘీక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఆనంద్,జేసీ కార్తీక్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.తొలుత బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయం కోసం పోరాడి బడుగు బలహీన వర్గాల ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన గొప్ప సంఘ సంస్కర్త జగ్జీవన్ రామ్ అని అన్నారు.ఎందరో మహనీయులు ఎన్నో అవమానాలు,ఇబ్బందులను అధిగమించి ఉన్నతస్థానాల్లో అందరికి ఆదర్శంగా నిలిచారని, దేశం కోసం త్యాగాలు చేశారని,వీరిని ఆదర్శంగా తీసుకుని ఎన్ని కష్టాలెదురైనా బాగా చదువుకుని తమ హక్కులు సాధించుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.జిల్లాలో సుమారు 30శాతం ఎస్సీ,ఎస్టీల జనాభా వున్నారని, వీరి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు.సుమారు పదివేల మంది గిరిజనులు ఆధార్ కార్డులు లేకుండా వున్నారని,వీరందరికి ఆధార్ కార్డులు ఇప్పించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు.మరో ఆరునెలల్లోగా ఆధార్‌కార్డులు ఇప్పించాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు కలెక్టర్ చెప్పారు.ఈ విషయమై పలు సంఘాల నాయకులు తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.ఎస్సీ,ఎస్టీల్లో బాల్యవివాహాలు,టీనేజ్ ప్రెగ్నన్సీల నివారణకు, అక్షరాస్యత పెంపొందించుకునేందుకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.బాబు జగ్జీవన్‌రాం,జ్యోతిరావుపూలే,అంబేద్కర్ వంటి



మహనీయుల స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ఎస్సీ,ఎస్టీ వర్గాల అభ్యున్నతికి జిల్లా యంత్రాగానికి సహకారం అందించాలని కోరారు.జాయింట్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ మహనీయులు చరిత్ర తెలుసుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో చరిత్రలో తమకు ఒక ప్రత్యేకస్థానం సాధించాలనే పట్టుదల, కార్యదక్షత విద్యార్థులు అలవరచుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కేవలం చదువు, ఉద్యోగాలు మాత్రమే కాకుండా ప్రతిఒక్కరూ సమాజ హితం కోసం పనిచేయాలన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణమాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలని సూచించారు.భారత రాజ్యాంగం కల్పించిన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను ఉపయోగించుకుని పదిమందికి ఉపాధి అవకాశాలు కల్పించేలా రాణించాలన్నారు.అలాగే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం గురించి గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని పలు సంఘాల నాయకులను కోరారు.ఈ చట్టం ఎటువంటి రక్షణ కల్పిస్తుందో వివరించాలన్నారు. తొలుత పలు సంఘాల నాయకులు జగ్జీవన్ రాం జీవిత విశేషాలు, రాజకీయంగా ఆయన ఎదిగిన తీరు,దేశానికి, బడుగు బలహీనవర్గాలకు ఆయన చేసిన సేవలను వివరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు,సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి,ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాసులు, విద్యార్థినిలు,పలు సంఘాల నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్‌రామ్ జయంతి

### స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి





**యర్రగొండపాలెం-నవభూమి :** యర్రగొండపాలెం పట్టణంలో జగ్జీవన్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దళిత సోదరులనుద్దేశించి ఎరిక్షన్ బాబు గారు ప్రశంగించారు. బాబు జగ్జీవన్ సేవలను కొనియాడారు, వారి ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దళిత నాయకులు, దళిత సోదరులు, టీడీపీ కూటమి నాయకులు.

## డాక్టర్‌బాబు జగజీవన్‌రావ్ గొప్ప ప్రజానేత

### దెందులూరు తాసిల్దార్ సుమతి



**దెందులూరు ఏప్రియ 5 నవభూమి :**భారత మాజీ ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగజీవన్ రాంగొప్ప ప్రజానాయకుడిని దెందులూరు తాసిల్దార్ బి సుమతి అన్నారు శనివారం దెందులూరు తాసిల్దార్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగజీవన్ రావ్ జయంతి వేడుకలు నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ భారతదేశ ఆహార భద్రత భవిష్యత్తు కోసం పరితపించిన గొప్ప మహనీయుడు అన్నారు. దేశవ్యాప్తంగా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోడౌన్స్ ఏర్పాటు చేసి ఆహార కొరత రానివ్వకుండా ప్రణాళికతో దేశానికి సేవ చేసిన మహనీయుడు అన్నారు డిప్యూటీ తాసిల్దార్ స్వామిదాసు రెవెన్యూ ఇన్స్పెక్టర్ హేమమాలిని వీఆర్వోలు ఉన్నారు.

## జెస్సీరాజ్ నేటి యువతకు ఆదర్శం

### ప్రపంచ స్కేటర్ జెస్సీరాజ్ కృషి, పట్టుదల ప్రశంసనీయం

### రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు



**అమరావతి-నవభూమి :**ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్ అవార్డు గ్రహీత, ప్రపంచ స్కేటర్ మాత్రపు జెస్సీరాజ్ క్రీడా నైపుణ్యం అభినందనీయమని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తైవాన్‌లో ఇటీవల జరిగిన అంతర్జాతీయ తైవాన్ ఆర్టిస్టిక్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో రెండు గోల్డ్, ఒక సిల్వర్, ఒక బ్రాంజ్ మెడల్‌ను జెస్సీరాజ్ సొంతం చేసుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర సచివాలయంలో సీఎం శ్రీ నారా చంద్రబాబునాయుడును ఆమె తన తల్లిదండ్రులు రాధా, సురేష్, సోదరుడు జోయల్‌తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసింది. 14 ఏళ్ల చిరు ప్రాయంలోనే ప్రపంచ క్రీడా వేదికపై సత్తా చాటుతున్న జెస్సీరాజ్ ప్రతిభను సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఆమె కృషి, పట్టుదలను ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటాలని యువతకు ఈ సందర్భంగా సూచించారు. రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అన్నారు. దీని కోసం అమరావతిలో స్పోర్ట్స్ సిటీని నిర్మిస్తున్నామని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ పోటీలను రాష్ట్ర రాజధానిలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది జులై 17 నుంచి 29వ తేదీ వరకు దక్షణ కొరియాలో జరిగే ఏషియన్ ఛాంపియన్‌షిప్‌లోనూ పతకాలు సాధించి రాష్ట్ర, దేశ ఖ్యాతిని చాటాలని జెస్సీరాజ్‌కు సూచించారు. ఆమెకు శిక్షణ ఇస్తున్న కోచ్ సింహాద్రిని సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు.

## డాక్టర్ బాబు జగజ్జివన్ రావు జయంతి వేడుక



**ఉప్పలగుప్తం (నవభూమి)** డాక్టర్ బాబు జార్జ్ జనరల్ 117 జయంతి సందర్భంగా మండల కేంద్రం రెవిన్యూ కార్యాలయం లో ఎమ్మార్వో వాసా దివాకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 విజయవాడ
ఆదివారం
6,ఏప్రిల్ 2025



# శ్రీరామ నవమి వేడుకలు ప్రారంభం

**ఆమదాలవలస-నవభూమి** రామచం ద్రాపురం పంచాయతీ పొన్నాంపేటలో శ్రీరామ నవమి వేడుకలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల్లో ఊరే గించారు. శనివారం శ్రీరామ నామస్మరణ, 6న అన్నదా నం, 7న శ్రీరామ పాదుకుల పట్టాభిషేకం కార్యక్రమా లు నిర్వహించనున్నట్లు సర్పంచ్ చల్ల ఉష తెలిపా రు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చల్ల సింహాచలం, చల్ల కామేశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.కోదండ రామాలయంలో పందిరిరాటప్రాల కొండ రోడ్డులోని కోదండ రామాలయంలో శుక్రవారం శ్రీరామ నవమి వేడుకలు ప్రారంభమయ్యాయి. అర్చ కులు బంకుపల్లి శేషాచార్యులు ఆధ్వర్యంలో ధ్వజస్తం భం వద్ద పందిరిరాట కార్యక్రమం నిర్వహించారు. మహిళా భక్తులు పాల్గొని పసుపు దంచారు. శనివా రం రాములవారిని పెళ్లికుమారునిగా, సీతాదేవిని పెళ్లికుమార్తెగా తయారుచేసే ఉత్సవం ఉంటుందని తెలిపారు. ఆలయ ధర్మకర్త మణి, సరస్వతి తదితరు లు పాల్గొన్నారు.పీఎస్ కాలనీ యోగా సెంటర్‌లో..నగరంలోని పీఎస్ కాలనీ యోగా సెంటర్‌లో కరుటూరి నాగలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీరామ నవమి ఉత్స వాలు నిర్వహించారు. సీతారాము విగ్రహాలను పెట్టి కల్యాణం జరిపించారు. మహిళలు కోలాటం, నృత్యా లతో సందడి చేశారు. కార్యక్రమంలో పొగిరి సుగుణా కర్, యోగా రామారావు, నాగలక్ష్మి, మా ఊరి నాగేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్ పర్యటనను విజయవంతం చేద్దాం

◆ 8న రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో పర్యటించనున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ◆ ఇటీవల హత్యకు గురైన పాపిరెడ్డిపల్లి కురుబ మజ్జిగ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించనున్న వైఎస్ జగన్

**అనంత పురం ఏప్రిల్ 05 నవభూమి :**రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో ఇటీవల టిడిపి కార్య కర్తల చేతుల్లో హత్యకు గురైన వైఎస్సార్‌సిపి మద్దతుదారుడు కురుబ మజ్జిగ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు ఈనెల 8న వస్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఏర్పాట్లపై శనివారం మాజీ ఎంఎల్ఎ తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సతీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, ఎంఎల్‌సిలు మంగమ్మ, శివరామిరెడ్డి, మాజీ మంత్రి శంకరనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, మాజీ ఎంపి రంగయ్య, మాజీ ఎంఎల్ఎ విశ్వేశ్వరరెడ్డి, ఆలూరు సాంబ శివారెడ్డి, కదిరి మక్బూల్ బాషా, మడకశిర ఈరలక్కప్ప, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి,నదీంఅహమ్మద్, మహలక్ష్మి శ్రీనివాసులు, రంగంపేట గోపాల్‌రెడ్డితో పాటు రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ముఖ్యనాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ...ఫ్యాక్షన్ ఆనవాళ్లే ఉండకూడదని గడిచిన ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోలీసులకు పూర్తిగా స్వేచ్ఛ ఇచ్చారు.శాంతిభద్రతలను కాపాడే అంశంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో కొన్నిచోట్ల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై కేసులు నమోదయ్యాయి. ఫ్యాక్షన్ ప్రభావంతో ఏ ఒక్క కుటుంబమూ బలికాకూడదనే ఉద్దేశంతో నాడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్నారన్నారు. ఎక్కడ చూసినా దౌర్జన్యాలు,బెదిరింపులు, దాడులునిత్యకృత్యమయ్యాయన్నారు. కేవలం తమ ఉనికిని కాపాడుకుందుకే రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి కురుబ లింగమయ్యనుహతమార్చడం వారి క్రూర ఆలోచన విధానానికి అద్దం పడుతోంది.ఎన్నికలకు ముందు అలివిగాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పది నెలలవుతున్నా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయలేదు. సంపద సృష్టించి పథకాలు అమలు చేస్తామని చెప్పిన



చంద్రబాబు ఈరోజు ఉదయం లేచినప్పటి నుంచి నిత్యం జగన్నామస్మరణ చేయడం తప్ప సంక్షేమం గురించి పట్టించుకోలేదు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకు ప్రజాగొంతుకగా ప్రశ్నిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెడుతున్నారు. ఆ పరిస్థితి ఉంటే మీ అందరికంటే నేనే ముందు ఉంటాను. పోలీసులను అడ్డుపెట్టుకుని మనల్ని ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారు. పోలీసుల కేసులకు ఎవరూ భయపడొద్దు. ముందుగా మనలో ఉన్న భయాన్ని చంపండి. నాకు జైలు, బెయిలు కొత్తకాదు. రెండున్నరేళ్లు జైలు జీవితం గడిపా. మహా అంటే కేసులు నమోదు చేస్తారు లేదంటే రిమాండ్‌కు పంపుతారు అంతకంటే ఏమి చేస్తారు. కార్యకర్తలెవరూ భయపడొద్దు.జిల్లాలో ఎంఎల్‌ఎలు తప్పుల మీద తప్పులు చేసుకుంటూ పోతున్నారు. కేవలం వారికున్న మీడియా బలంతో నిజాలను నొక్కిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అన్నం పెట్టే అన్నపూర్ణను కాదని ఈరోజు భకాసురుడికి రాష్ట్రాన్ని అప్పజెప్పినట్లుగా ప్రజలు అర్థం చేసుకున్నారు.రాప్తాడు నియోజకవర్గంలో పది నెలల్లో వందలాది ఇళ్లు కూల్చివేశారు. అనేకచోట్ల భూములు కబ్జా చేశారు. కమీషన్ల దండుకుని హంద్రినీవా కాలువకు లైనింగ్ పనులు చేపడుతున్నారు. ఫలితంగా దాదాపు 2 లక్షల ఎకరాల భూములను బీళ్లుగా మార్చబోతున్నారు.

రామగిరి ఎంపిపి ఎన్నికల్లో వారికి అభ్యర్థే లేకపోయినా ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచేలా వ్యవహరించారు. మాకు ఎన్నికలు వద్దని ఓవైపు మొసలికన్నీరు కార్చుతూనే మరోవైపు వారి గూండాలతో మా కురుబ నాగిరెడ్డిపై దాడులు చేయించి ఎన్నికల ప్రక్రియ మొదలు పెట్టారు. ఆ మరుసటి రోజు హైకోర్టు సంరక్షణలో ఉన్న మా ఎంపిటిసిలను మండల మెజిస్ట్రేట్ సమక్షంలో నుంచి దౌర్జన్యంగా కిడ్నాప్ చేయాలనే దుస్సాహసానికి ఒడిగట్టింది పరిటాల కుటుంబం. ప్రజాస్వామ్యాన్ని చెరబెట్టే ప్రయత్నం చేసిన సందర్భంలో తప్పనిసరి పరిస్థితుల్లో తిరగబడాల్సి వచ్చింది. హైకోర్టు ఆదేశాలను గౌరవించిన పోలీసులపైన, హైకోర్టు ఆదేశాలంటే లెక్కచేయని టిడిపి కార్యకర్తలపై తిరగబడ్డాం. మా అందరిపై కేసులు నమోదు చేశారు. అలాగే మా వైసిపి ఎంపిటిసిలను ఎత్తుకెళ్లే ప్రయత్నం చేస్తే మా పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో మేమంతా వెళ్లి అడ్డుకున్నాం.ప్రజాస్వామ్యాన్ని కాపాడే ప్రయత్నం చేశాం. హైకోర్టు ఆదేశాలు అమలయ్యేలా మేము ప్రయత్నం చేస్తే...మమ్మల్ని దౌర్జన్యకారులుగా చిత్రీకరిస్తున్నారు. కురుబ లింగమమయ్య ఏమి నేరం చేశాడు...ఏమి పాపం చేశాడు...వైఎస్సార్ పార్టీ కి మద్దతుగా ఉన్నారు. వారు ఎన్ని బెదిరింపులకు పాల్పడినగా బెదరకుండా ధైర్యంగా మా పార్టీ పక్షాన నిలబడడమే ఆయన చేసిన నేరమా?. 27న ఆ గ్రామంలో మా పార్టీ నాయకులపై దాడులు జరిగాయి. 28న కూడా దాడులు జరిగాయి. పోలీసులు వెళ్లి దాడులు చేసిన వారి ఇళ్లల్లో కాఫీలు తాగి వచ్చారు. ఫలితంగా 30న లింగమయ్య హత్య జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు మీకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా లింగమయ్య హత్య కేసులో పాల్గొన్న ముద్దాయిలందరినీ అరెస్ట్ చేయాలి. ఒక లింగమయ్యతోనే ఆగిపోవాలి. ఇదే చివరి రాజకీయ హత్య కావాలి. ఈ ఘటనను అన్ని రాజకీయ పార్టీలు ఖండించాలి. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే నేర వ్యవస్థ రాప్తాడు నియోజకవర్గంలో ఉంది. ఈ సంప్రదాయాన్ని ఇక్కడే అణిచి వేయాలి. రాజన్న భక్తులు, జగనన్న సైనికులు 8న పాపిరెడ్డిపల్లికి తరలిరావాలి. అలాగే చంద్రబాబు చేతిలో మోసపోయిన మహిళలు, నిరుద్యోగులు, రైతులు, యువకులు పెద్ద ఎత్తున వచ్చి జగనన్నకు సంఘీభావం తెలపాలి..

# బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించిన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు,ఏప్రిల్ 5,(నవభూమి):**స్వాతంత్ర్య సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గం కార్యాలయంలో వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులతో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ జాతికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉప ప్రధానిగా,దేశ రక్షణ శాఖ మంత్రిగా బాబు జగ్జీవన్ రామ్ జాతికి ఎన్నో సేవలు అందించారని తెలిపారు.అణగారిని వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు.ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ప్రభుత్వం సమతా దివాస్ గా నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగజ్జీవన్ 117 జన్మదిన వేడుకలు



**ఉప్పలగుప్తం ( నవభూమి)** డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ వారి 117 వ జయంతి కార్యక్రమాన్ని ఉప్పలగుప్తం మండలం బాలయోగి పార్కు నందు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు సత్తాల దుర్గారావు మాదిగ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షులు అరిగెల నానాజీ , జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల అలంకరణ చేసి జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వంగలపూడి నరసింహమూర్తి, చిక్కం ఉమేష్, చిక్కం కాసు, మధుర ప్రతాప్ ,గాలి దేవర సురేష్ , మధుర శ్రీను, సలాది శ్రీనివాసరావు, రాయి శివ,చేట్ల విద్యాసాగర్, కుంచె రాజేష్ తత్తరమూడి విజయ్ నవ్వుంద్రు శ్రీను, వంగలపూడి ప్రవీణ్ సవరపు నందు , వంగలపూడి రవి వంగలపూడి కుమార్ మరియు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగాబాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**అనంత పురం ఏప్రిల్ 05 నవభూమి :**స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త అయిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకుని స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ప్రధాన సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. అనంతరం చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రాం దేశానికి చేసిన సేవలు ఎనలేనివని, చిరస్మరనీయమని, డా బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపిందిస్తే, దానికి చట్టం రూపంలో అమలుపరచడానికి జగ్జీవన్ రామ్ కృషి మరువలేనిది అని, అలాంటి మహనీయుల అడుగుజాడల్లో వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రామచంద్రా రెడ్డి కార్యాలయ పరిపాలన అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ

**ఉప్పలగుప్తం (నవభూమి)** డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం సెంటర్లో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద బిసి సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్,పొలమూరి మోహన్ బాబు లకు 52% రిజర్వేషన్లు కల్పించాలి, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ముందు 11/4/2025 నిరసన కార్యక్రమాలు భాగంగా ఉప్పలగుప్తం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పోస్టర్ఆవిష్కరించారు, ఈ కార్యక్రమానికి బీసీ కులాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికిమండల నాయకులు చప్పిడి దుర్గారావు,శీ లం భాస్కరరావు గుత్తుల సూర్య రాయుడు రమేష్ నామాడి నాగేశ్వరరావు మామిడి శెట్టి బాల శ్రీను పెయ్యల తిరుమలరావు %దీప్రా% ఉప్పలగుప్తం మండల ప్రెసిడెంట్ పెయ్యల ప్రతాప్ కుమార్, మండల మండల నాయకులు తాళ్ల బాబ్జి జనిపెల్లరవీందర్ పందిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఆటోనగర్లో స్థలాలు ఇవ్వాలి

◆ యూనియన్ అధ్యక్షులు ఉప్పులూరి హేమ శంకర్

**దెందులూరు ఏప్రిల్ 5 నవభూమి :**ఏలూరు కార్ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటోనగర్ బి.బిట్ నందు ఆటో నగర్ లో స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న ది ఏలూరు కార్ వర్కర్స్ వెల్ఫేర్ యూనియన్ అధ్యక్షులు ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ15సంవత్సరాలు పైగా ఏలూరు నగరంలో సొంతంగా షెడ్లు నిర్వహించుకుంటూ జీవనోపాధి పొందుతున్న సుమారు 200 మంది కార్మికులకు ఆటోనగర్లో స్థలాలు కేటాయింపులు చేయకపోవడం వలన ఏలూరు నగరంలో షెడ్లు నిర్వహిస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఏలూరు మినీ బైపాస్ రోడ్డు, పవర్ పేట, సత్రంపాడు తదితర ప్రాంతాల్లో కార్ రిపేర్ మెకానిక్ షెడ్లు ఎక్కువగా ఉన్నాయని ముఖ్యంగా మినీ బైపాస్ రోడ్డు మెకానిక్ షెడ్లు ఏర్పాటు చేసిన తర్వాతనే మరింత అభివృద్ధి చెందిందని తెలిపారు. ఏలూరు నగరంలో షెడ్లు నిర్వహిస్తున్న వారికి ఆటోనగర్ నందు స్థల కేటాయింపులు చేయకుండా మాజీ అధ్యక్షులు మాగంటి నాగభూషణం వివక్ష చూపించారని తద్వారా అనేకమంది అనేకమంది అన్ని అర్హతలు ఉన్న ఆటోనగర్లో స్థలాలు పొందలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 2011 నుండి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆటోనగర్లో సొంత స్థలాల కోసం అర్హత కలిగిన మెకానిక్ లు అనేక ఉద్యమాలను నిర్వహించగా 2014 వ సంవత్సరంలో అప్పటి కలెక్టర్ సిద్ధార్థ జైన్ ఏడుగురు సభ్యులతో ఎంక్వయిరీ చేయించగా అర్హత కలిగిన మెకానిక్ లకు ఆటోనగర్ నందు స్థలం కేటాయింపులు చేయలేదని ఆ నివేదిక స్పష్టం చేసిందని తెలిపారు. ఆనాటి నుండి ప్రభుత్వం, అధికారులు అర్హత కలిగిన ఆటోమొబైల్ వృత్తి దారులకు ఆటోనగర్ నందు స్థలం కేటాయింపులు చేయుటకు ఎటువంటి చర్యలు తీసుకోకపోగా ఇప్పుడు మున్సిపల్ అధికారులు ఇరిగేషన్ స్థలాలలో బోర్డులు పెట్టి మెకానిక్ షెడ్లు నిర్వహిస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించడం దారుణమని విమర్శించారు. ఏలూరు



నగరంలోని ప్రజలకు ఉపాధి కల్పించే రెండు జూట్ పరిశ్రమలు మూతపడి ఉపాధి కరువై ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మున్సిపల్ అధికారులు అద్దె స్థలాల్లో సొంత షెడ్లు నిర్వహించుకుంటూ కార్పోరేషన్ వారికి టాక్సులు కడుతున్న ఆటోమొబైల్ వృత్తి దారులు పని చేసుకోనివ్వకుండా వేధించడం దారుణమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాస్తవాలు తెలుసుకొని అర్హత కలిగిన మెకానిక్ లందరికీ ఆటోనగర్లో స్థలాలు కేటాయించాలని స్వయం ఉపాధి చేసుకుంటూ ఏలూరు నగరంలో జీవిస్తున్న ఆటోమొబైల్ వృత్తి దారులపై వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు.అనంతరం ఎఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఫైర్ స్టేషన్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ,కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా తమ సమస్యను ప్రభుత్వానికి తెలియజేయాలని సమావేశం తీర్మానించింది.ఈ సమావేశంలో యూనియన్ కార్యదర్శి బొండాడ హరి నారాయణ మూర్తి, సహాయ కార్యదర్శి కొప్పిశెట్టి వెంకటపతి, మాజీ కార్యదర్శి కాదులూరీ చంద్ర శేఖర్, కోశాధికారి కాటూరి శ్రీధర్,కమిటీ సభ్యులు గ్రంధి నాగ రవి కిషోర్, పాలకొండ శ్యాం ప్రసాద్, బొడ్డు సురేష్, బిక్కసాని శ్రీనివాస్, గొర్రెల సీతారామయ్య,కోసూరి సురేష్, అరిగెల కాశీ విశ్వనాథ్, పెట్ట నాగు,తాళ్లూరి బాబురావు, మూసాఖాన్, టేకిపూడి పండు, ఆరేపరపు రఘు, తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరగని ప్రజా సేవకుడు బాబు జగ్జీవన్ రామ్

◆ ఆయన దళిత జాతికే కాదు దేశానికి కూడా స్ఫూర్తి ◆ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో టీడీపీ నాయకులు
◆ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు ఘనంగా జయంతి

**అనంత పురం ఏప్రిల్ 05 నవభూమి :**దేశ రాజకీయాల్లో అలుపెరగని ప్రజా సేవకుడు బాబు జగ్జీవన్ రామ్ అని అనంతపురం అర్బన్ టీడీపీ నాయకులు అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి సూచనల మేరకు పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ నియోజకవర్గ టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో ఆ మహనీయుని జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించామన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంతో పాటు స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. భారతీయ వ్యవసాయాన్ని ఆధునికీకరించడంలో ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు. సమాజంలో అందరికీ సమాన అవకాశాలు లభించడానికి జగ్జీవన్‌రామ్ చేసినకృషి అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. 5దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన దళిత మేధావి అని.. అనేక కేంద్ర మంత్రి పదవులకు అలంకారాన్ని అద్దిన దార్శనీకులంటూ వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, రాయల్ మురళి, కార్పొరేటర్ బాలాంజనేయులు, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, వాల్మీకి ఫెడరేషన్ అండ్ కార్పొరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, తెలుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాస్,టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచెపు వెంకటేష్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు సాకే వెంకటేష్, క్లస్టర్ ఇంచార్జ్ గోపాల్ గౌడ్, ఆర్యవైశ్య నాయకుడు తాటి మధు, టిడిపి నాయకులు సిమెంట్ పోలన్న, నెట్టెం బాలకృష్ణ, హేమంత్, ఈడిగ నాగభూషణం, శ్రీనివాస్ గౌడ్, హరిక్రిష్ణ, పవన్ కుమార్, గురు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి మహోత్సవం





**ఉప్పలగుప్తం (నవభూమి):**ఉప్పలగుప్తం మండల కేంద్రంలో ఉన్న జీఎంసీ బాలయోగి గారి పార్క్ లో ఉన్న బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమం మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు అయిన తొత్తరమూడి బాబులు గారి అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు ,మండల జడ్పీటీసీ సభ్యులు గెద్దం సంపత్ రావు ,తెలుగుదేశం పార్టీ నాయకులు దేశంశెట్టి లక్ష్మి నారాయణ,వైఎస్ఆర్సీపీ మండల ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజు,మోటూరి సత్యం కాపు ,ఆకెటి పెద్ద, రవణం మదు ,సర్పంచులు కడిమి చిన్నవరాజు,యర్రంశెట్టి రామ చంద్రరావు,పెయ్యిల రాజు కుమార్,చప్పిడి దుర్గారావు,పోటుమూడి కొండబాబు,చెట్ల విద్యాసాగర్,వంగలపూడి నరసింహ మూర్తి,పండు చిరంజీవి, పెయ్యిల రమణ, గుత్తుల సూర్య,దోని పాటీ పండు,ఉండుర్తి అంజల రావు,అలాగే ఎమ్. ఆర్. పి. ఎస్ నాయకులు పెదపూడి సుబ్బారావు,మొకటి వెంకటేశ్వరరావు,తొట్టరమూడి దుర్గారావు,కోమనపల్లి మహేష్,మొకటి రాజు ,మొకటి గాంధీ,చెట్ల మురళీకృష్ణ,మొకటి శ్యామలరావు, నవుండ్రు సత్య నారాయణ,కొమనపల్లి రావు,ఉండుర్తి అర్జునరావు,కోడమంచిలి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చిన్న తాడేపల్లి గ్రామంలో ఘనంగా జగజ్జీవన్ రామ్ 117 జయంతి వేడుకలు నిర్వహించిన దళిత సేన నాయకులు

**దెందులూరు ఏప్రిల్ 5 నవభూమి :**పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం చిన్న తాడేపల్లి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి సందర్భంగా గ్రామం లోగల డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ పూల అలంకరణ చేశారు సందర్భంగా అరవ ప్రకాష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతదేశ తొలి దళిత ఉపప్రధాని జగజ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి వెంకటరావు ఏలూరు జిల్లా దళిత సేన మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ స్టాలిన్ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదియ తాడేపల్లిగూడెం నియోజకవర్గం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీసీలపై టీడీపీ కక్ష సాధింపు చర్యలు

**బాపట్ల – నవభూమి :** బాపట్ల ఏరియా వైద్యశాల ప్రాంగణంలో బీసీ నేత నర్రావుల వెంకట్రావు నిబంధనలకు అనుగుణంగా ఎంతో కాలంగా సైకిల్‌స్టాండ్ నిర్వహిస్తుండగా దౌర్జన్యంగా కోర్టు పరిధిలో ఉండగా జేసీబీతో కూల్చటం దారుణమైన చర్య అని వైఎస్సార్ సీపీ బీసీ నాయకులు పిన్నిబోయిన ప్రసాద్ హెచ్చరించారు. వైసీపీ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. పీటా వేణుగోపాల్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మరచి ప్రజలకు అరిచేతిలో వైకుంఠం చూపించారన్నారు. అధికారం శాశ్వితం ఒకరి పొట్టపై కొడితే మనకు అదే గతి పడుతుందనే విషయం గుర్తించుకోవాలన్నారు. బాపట్ల అభివృద్ధి కోసం నిరంతం ఆకాంక్షించే నాయకుడు కోన రఘుపతి ఆద్వర్యంలో నాడు ఏరియా వైద్యశాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తే నాడు ఆదాయం వచ్చే సైకిల్ స్టాండ్‌ను తొలగించి ఏం చేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. నెలకు రూ.32 వేలు ఆదాయం రావటం మీకు ఇష్టం లేదా అని టీడీపీ నేతలను ప్రశ్నించారు. వైసీపీ ఎస్సీ సెల్ నాయకుడు జోగి రాజా మాట్లాడుతూ కోర్టు వివాదంలో ఉన్న స్టాండ్‌ను అధికారులు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా టీడీపీ గుండాలతో కలిసి ఆసుపత్రి




సూపర్‌డెంట్ తొలగించటం హేచమైన చర్య అన్నారు. ఈసమావేశంలో వైఎస్సార్సీపీ పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, మరుప్రోలు కొండలరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, నాయకులు నర్రావుల వెంకట్రావు, యల్లావుల ఏడుకొండలు, కొక్కిలిగడ్డ చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల సామాజికాభివృద్ధికి పరితపించిన జేబీ శ్రీధర్

◆ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ◆ ప్రజాఉద్యమకారుడుని కోల్పోవటం బాధాకరం ◆ బాపట్లలో జేబీ శ్రీధర్ సంస్మరణ సభలో వక్తలు



**బాపట్ల – నవభూమి :** పీడిత ప్రజల సామాజికాభివృద్ధి కోసం అనునిత్యం తపించిన వ్యక్తి కామ్రేడ్ జేబీ శ్రీధర్ అని అతని మరణం సీపీఐ పార్టీకి పేదబడుగు బలహీన వర్గాల ప్రజలకు తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ తెలిపారు. బాపట్ల పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో శనివారం సీపీఐ సీనియర్ నాయకులు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేబీ శ్రీధర్ సంస్మరణ సభ సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అధ్యక్షతన జరిగింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్,సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్ష ప్రధానకార్యదర్శులు సీహెచ్ కోటేశ్వరరావు, ఆవుల శేఖర్, సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ పలువరు జేబీ శ్రీధర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కె.రామకృష్ణ మాట్లాడుతూ జేబీ శ్రీధర్ నమ్మిన సిద్ధాంతాల కోసం నిలబడే వ్యక్తిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని ఉద్యమాలు చేశారన్నారు. అధికారం ఉన్నా లేకున్నా సీపీఐ సమాజంలో అణగారిన వర్గాల తరుపున పోరాడుతూనే ఉంటుందన్నారు. సమాజంలో మార్పుల కోసం పేద ధనిక తారతమ్యాలు పోయేంత వరకు ఎర్రజెండ నిలబడే ఉంటుందన్నారు. దేశంలో 144 కోట్ల జనాభా ఉంటే కేవలం 1 శాతం జనాభా వద్ద 40.01 శాతం సంపద ఉందన్నారు.ఈ విధానం మార్పు కోసం కృషి చేయాల్సిన ఆవశ్యతక ఎంత్కెన ఉందన్నారు. దేశ స్వాతంత్ర కోసం అన్నీ కులాలు మతాలకు చెందిన వ్యక్తులు పాల్గొంటే నేడు ముస్లీం,క్రైస్తవులను రెండవ శ్రేణి పౌరులుగా చూస్తున్నారన్నారు. ఈ వ్యవస్థలో మార్పు రావాలన్నారు. కుల మత వర్గ భేదాలు లేకుండా సమానమైన ప్రాతిపదిక గౌరవం ఉండాలని మనిషిని మరో మనిషి దోపిడి చేయలేని సమసమాజన స్థాపనకు సీపీఐ ఎప్పుడూ గొంతెత్తి ఉద్యమిస్తూనే ఉంటుందన్నారు. ఐదు దశాబ్ధాల పాటు సీపీఐ ప్రజా సంఘాల్లో కామ్రేడ్ జేబీ శ్రీధర్ క్రియాశీలకంగా వ్యవహరించి ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాలో ప్రజా ఉద్యమకారుడుగా పోరాటాలు ముందుండి నడిపారన్నారు. జేబీ శ్రీధర్‌ను ఆదర్శంగా తీసుకుని ఉన్నతమైన సమాజన నిర్మాణం కోసం ముందుకు సాగాలన్నారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడూతూ ప్రజా ఉద్యమకారుడు శ్రీధర్‌ను కోల్పోవటం బాధాకరం అన్నారు. శ్రీధర్‌తో నా రాజకీయ జీవంతంలో ఎన్నో జ్ఞాపకాలు ఉన్నాయన్నారు. సిద్ధాంతాల కోసం కష్టమైన నష్టమైన ధ్కెర్యంగా ముందు ఉండేవారన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి అనునిత్యం పోరాటం చేసి సమస్యల పరిష్కారం జరిగే వరకు నిష్క్రమించేవారు కాదన్నారు. చాలామంది సిద్ధాంతాలను పక్కదోవ పట్టించి డబ్బులు సంపాదించిన మనుషులను ఈ సమాజంలో చూశానని




జేబీ శ్రీధర్ సిద్ధాంతాన్ని ఎప్పుడు అమ్ముకోలేదన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని ప్రజలతో అతని స్నేహం ఎక్కువగా ఉండేదన్నారు. సీపీఐ పార్టీ సిద్ధాంతాలు పట్ల ఆకర్షితుల్కె బాపట్ల వచ్చి దశాబ్ధాల పాటు పేదప్రజలు,కార్మికులు,అణగారిని ప్రజలకు మంచి జరగాలని తపించేవారన్నారు. శ్రీధర్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లాని ఎమ్మెల్యే వేగేశన తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ బాపట్ల ప్రాంతంలో జేబీ శ్రీధర్ వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పాటుపడేవారన్నారు. బాపట్ల కేంద్రంగా అనేక కార్మిక యూనియన్లు ఏర్ర టవళ్ల యూనియన్ స్థాపించి కార్మికుల హక్కుల కొసం ఉద్యమించారన్నారు. యనాదులు, మత్స్యకారులు, పేదవారు,కష్టజీవులు, దళితులు కులమత ప్రాంతాల బేధం లేకుండా సమస్య ఏద్కెనా అన్యాయంపై గొంతొత్తి నినదించారన్నారు. శ్రీధర్ చనిపోయేంత వరకు ఆదర్శ కమ్యూనిస్టుగా నిరాడంబరమైన జీవనం గడిపి సొంత ఇళ్లు కూడా లేని కమ్యూనిస్టు జేబీ శ్రీధర్ అన్నారు. ప్రజాప్రయోజనాలే జీవనంగా ప్రజలే కుటుంబంగా భావించిన జేబీ శ్రీధర్ మరణం పార్టీకి బాపట్ల పేద ప్రజలకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుమత్స దుర్గా భవాని, దళిత హక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెలుగురి రాధాకృష్ణమూర్తి, సీపీఐ ప్రకాశం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, సిపిఎం జిల్లా నాయకులు మజుందర్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా కార్యదర్శి జె.రత్నకుమారి, ఏఐకెఎమ్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల ప్రసాద్, ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి గుదే రాజారావు, మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు, మత్సకార సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగాంజనేయులు, కాంగ్రెస్ నాయకులు దొనెపూడి రవికుమార్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్.రామకృష్ణ, ఆరేటి రామారావు, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బక్క వెంకట రామకృష్ణారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిరమల ప్రకాష్ బాబు, బండారు శ్రీనివాసరావు,యాటగిరి శ్రీనివాసులు, కేఎల్‌డి ప్రసాద్, మేడా వెంకట్రావు,ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మేకల బిజిలిబాబు, సైకం రాజశేఖర్, మామిడి బత్తుల అశోక్, సన్నమూరి శ్రీనివాసరావు,ఎన్.అంజిరెడ్డి,పూర్ణ ప్యాలస్ పూర్ణచంద్రరావు, ముత్తిరెడ్డి శ్రీనివాస్, ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, దుండి కనకారెడ్డి, దళిత సంఘాల నాయకులు చార్వాక, రోజన్ బాబు,పర్రె కోటయ్య,వినయ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్



**అమలాపురం ఏప్రిల్ 5..( నవభూమి ప్రతినిధి) :**జగ్జీవన్ రామ్ అన్నివర్గాల కార్మికులకు ఉపాధి కల్పించి ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచి న మహోన్నత వ్యక్తి అని పలువురు వైసిపి నాయకులు ప్రస్తుతించారు. మాజీ భారత ఉప ప్రధాని దివంగత బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి కార్యక్రమం సందర్భంగా అమలాపురం గడియారం స్థంబం సెంటర్ లో జగ్జీవన్ రామ్ విగ్రహానికినాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు . బొమ్మి ఇజ్రాయిల్. వైసిపి నాయకులు రెడ్డి సత్య నాగేంద్ర మని. చెల్లుబోయిన శ్రీనివాసరావు. పందిరి శ్రీహరి మట్టపర్తి నాగేంద్ర. సంసానిబుల్లి నానీ. చిట్టూరి పెదబాబు. తోరం గౌతమ్. కట్టుజో సన్నాయి దాసు. శ్రీను. కేత భాను తేజ. విత్తనాల మూర్తి. షేక్ అబ్దుల్ ఖాదర్. షేక్ ఖాజా బాబు. చిక్కాల రవిశంకర్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు



**ఆత్మకూరు నవభూమి :**అనంతసాగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి బాబు జగజ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలతో అలంకరించి నివాళులు అర్పించారు. బాబు జగ్జీవన్ రావ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాస్పటల్ వైద్యులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి , సిబ్బంది సిహెచ్ఓ,పి హెచ్ ఎన్,హెచ్ వి, ఫార్మసిస్ట్ హెల్త్ అసిస్టెంట్ పేషెంట్లు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫైలేరియా కిట్లు పంపిణీ




**ఆత్మకూరు నవభూమి :**అనంతసాగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు మలేరియా కిట్లు పంపిణీ చేశారు.జిల్లా మలేరియా అధికారి హుస్సేనమ్మ ఆదేశాల మేరకు కిట్లను వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,సబ్ యూనిట్ ఆఫీసర్ ఖాదర్ బాషా ఆద్వర్యం లో పంపిణీ చేశారు.మండల కేంద్రంలో ఉన్నటువంటి 123 మంది ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు ఫైలేరియా వ్యాధిపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కల్పించి అనంతరం వారికి అవసరమైన కిట్లను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ఈ కిట్లను ఉపయోగించుకుని వ్యాధి తీవ్రత కాకుండా చూసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందచేస్తున్న కిట్ లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సబ్ యూనిట్ ఆఫీసర్ ఖాదర్ బాషా మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధితో బాధపడుతున్నటువంటి వారు జాగ్రత్తగా ఉండాలని దోమతెరలు తరచు వాడాలని ప్రతిరోజు కాళ్లకు నూనె రాసుకోవడం విధిగా అలవాటు చేసుకోవాలని వారు సూచించారు. మందులను ఏ పరిస్థితుల లోను ఆపకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ జ్యోతి పిహెచ్ఎన్ సుబ్బమ్మ ,హెచ్ వి శ్యామలమ్మ ,హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, ఆశాలు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి ఎమ్మెల్యే ఆనందరావు

**అమలాపురం. ఏప్రిల్5. నవభూమి** . బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అమలాపురం నియోజకవర్గ . అమలాపురం .పేరూరు. ఇమ్మిడివరప్పాడు గ్రామాలలో జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమా లు వేసి ఘనంగా నివాళులు . అర్పించారు అనంతరం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఉపరాష్ట్రపతిగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి , మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, దేవరపల్లి వీరేష్ కుమార్, మంథా ఫణి, మంద గెద్దయ్య, దాసరి అరుణకుమారి, ఆకుమార్తి రమేష్, ముత్తాబత్తుల సత్యనారాయణ మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు





**పెద్దకడబూరు ఏప్రిల్ 5 (నవభూమి):**పెద్దకడబూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యువరాజు జై భీమ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంచోది ఆదాము మాదిగ మాట్లాడుతూ 1908 ఏప్రిల్ 5వ తేదీన జగ్జీవన్ రామ్,బీహార్ రాష్ట్రంలో షాబాద్ (ప్రస్తుతం భోజాపూర్) జిల్లాలోని చిన్న గ్రామమైన చాంద్వాలో జన్మించాడు.తల్లిదండ్రులు వసంతీదేవి శోభీరామ్ సామాన్య కుటుంబం,చర్మకారకులం ఆరు సంవత్సరాల వయసులో 1914 లో జగ్జీవన్ రామ్ గ్రామ పాఠశాలలో చదువుకు వెళ్లారు.చిన్ననాడే తండ్రి చనిపోవడంతో సాంఘిక ఆర్థిక ఇక్కట్ల మధ్య తల్లి వసంతీదేవి,సంరక్షణలో జగ్జీవన్ రామ్ తన చదువు కొనసాగించారు.1936లో బీహార్ శాసనసభలో ఎమ్మెల్యేగా నియమాకం అయ్యి ,28 ఏళ్ల వయసులో జగ్జీవన్ రామ్ తన జీవితం ప్రారంభించాడు. 1937 లో బీహార్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో డిప్రెసెడ్ క్లాసెస్ లీగల్ నుంచి 14 రిజర్వ్ స్థానాలకు జగ్జీవన్ రామ్ అభ్యర్థులను పోటీకి నిలిపాడు .ఎటువంటి వ్యతిరేకత లేకుండా 14 మంది అభ్యర్థులు గెలవడంతో ,జగ్జీవన్ రామ్ ఒక రాజకీయ నిర్ణయాత్మక శక్తిగా,కింగ్ మేకర్ గా ఎదిగాడు ఈ సమయంలోనే,తమతో చేతులు కలపవలసిందిగా,జగ్జీవన్ రామ్ కి కాంగ్రెస్ పార్టీ నుంచి ఆహ్వానం అందింది.కార్మిక,రక్షణ, రైల్వేలు,ఆహారం, పౌరసరఫరాల పంపిణీ.వ్యవసాయం,నీటిపారుదల,ఉపాధి,పునరావాసం రవాణా,విమానాయానం,తపాల మొదలగు మంత్రి శాఖలోనూ నిర్వహించారు.33 సంవత్సరాల పైగా కేంద్ర క్యాబినెట్ మంత్రిగా దేశ ఉప ప్రధాన మంత్రిగాను డాక్టర్ బాబు జగజీవన్ రామ్ ఉన్నారు.కేంద్ర కార్మిక శాఖ మృత్యులుగా జగ్జీవన్ రామ్ పని చేసిన కాలం (1946–1952)లో కనీస వేతనాల చట్టం (1946) పారిశ్రామిక విభాగాల చట్టం (1947 )ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సవరణ) చట్టం బోనస్ చెల్లింపుల చట్టం,ఉద్యోగాల రాజ్య భీమా చట్టం (1948 )ప్రావిడెంట్ ఫండ్ చట్టం (1952 )తదితర చట్టాల నిర్మాణంలో దేశంలోనే కష్టజీవుల,శ్రామికుల సాంఘిక భద్రకు దారులు వేశారు.ఆర్యవైశ్య భారత రైల్వే శాఖ మంత్రిగా ఉన్న కాలం (1956–1962)లో దేశంలోనే రైల్వేలను ఆధునికరించి,నూతన రైల్వే మార్గాలను నిర్మించి,ప్రయాణికుల భద్రతకు,రైల్వే కార్మికులు,ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయడంతో జగ్జీవన్ రామ్ రైల్వేల పితామహుడుగా కీర్తించబడినారు.1946 ఆగస్టు 24న కార్మిక శాఖ మంత్రి (38 సంవత్సరాలు బేబీ మినిస్టర్ గా పిలువబడ్డారు )అదే సమయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ (1942–1947) వరకు నేషనల్ స్థాయి కార్మిక పార్లమెంటు సభ్యులుగా ఎంపీ హోదాలో ఉన్నారు.1956 రైల్వే దుర్ఘటన తమిళనాడు 144 మంది చనిపోయారు.ఆ శాఖ మంత్రి లాల్ బహుదూర్ శాస్త్రి రాజీనామా చేయడంతో రైల్వే శాఖ మంత్రిగా జగ్జీవన్ రామ్ బాధ్యత చేపట్టారు.ఆ సమయంలో కార్మికుల గురించి ప్రత్యేకంగా ఆలోచించారు.(1962–1963) కేంద్ర రవాణా కమ్యూనికేషన్ శాఖ మంత్రిగా కొత్త రోడ్లు మార్గం దేశంలో గ్రామీణ చెంతకు పోస్ట్ ఆఫీస్ సేవలను చేర్చడం ముఖ్యమైన విజయాల్లో ఒకటిగా గుర్తించబడింది.1968 సంవత్సరం కాన్పూర్ యూనివర్సిటీ మరియు విక్రమ్ యూనివర్సిటీ ఉజ్జయిని వారు,డాక్టర్ ఆఫ్ సైన్స్ డాక్టరేట్ ఇచ్చి గౌరవించారు.1973 వ సంవత్సరం ఆంధ్ర యూనివర్సిటీ వాల్తేరు వారు కూడా,డాక్టర్ ఆఫ్ లా ఇచ్చి గౌరవించారు.1974 నుండి 1977 కేంద్ర వ్యవసాయ నీటిపారుదల శాఖకు మంత్రిగా పనిచేశారు.చేపలు పట్టే జాలర్లకు సముద్రంపై హక్కులు కల్పించారు.1977లో ఎమర్జెన్సీ అనంతరం,ఇందిరా గాంధీతో సిద్ధాంతపరంగా విభేదించి ,కాంగ్రెస్ పార్టీ నుండి విడిపోయి,కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ,అనే పార్టీని స్థాపించారు.పార్టీని కూడా జనతా పార్టీలో విలీనం చేసి 1977 నుండి 1979 వరకు రక్షణ మంత్రిగాను,దేశ ఉప ప్రధానిగాను కొనసాగారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సతీష్ ఏసన్న రాజు అలాగే జై భీమ్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మంచోది యోహాను మంచోది ఆనందు లోకయ్య శ్యాము ప్రభాకర్ యశ్వంత్ యేసు రవి హరిదాస్ ఏలియా రత్నం మోజేష్ మరి పెద్ద ఎత్తున బాలులు బాలికలు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ మహనీయుడు జగజ్జీవన్ రామ్

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల – నవభూమి :** దేశం గర్వించదగ్గ మహనీయుడు డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ అని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళి అర్పించినారు.స్వాతంత్ర సమరయోధుడు,సంఘసంస్కర్త, భారతదేశానికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం జిల్లా ఎస్పీ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు.వారు దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాబూ జగజ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహనీయుడన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడని, సంఘసంస్కర్తగా, భారత ఉప ప్రధానిగా బాబూ జగ్జీవన్ రామ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తి దాయకమన్నారు.అంటరాని వారికి సమానత్వం కల్పించడం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ యొక్క స్థాపనలో కీలకపాత్ర పోషించారన్నారు.జవహర్‌లాల్ నెహ్రూ యొక్క తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడ్కెన మంత్రి అయ్యాడని,తరువాతి 30 సంవత్సరాల పాటు వివిధ శాఖలలో మంత్రిగా పనిచేశారని,ఉప ప్రధానిగా పనిచేశారని సమాజ హితం కోసం చేసిన సేవలు మహోన్నతమైనవని దేశం గర్వించదగ్గ మహనీయుడు జగ్జీవన్ రామ్ అని తెలిపారు.ఈ కార్యక్రంలో ఏఆర్ డిఎస్పీ విజయసారధి,బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు,ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ,అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బడుగు జీవుల ఆశాజ్యోతి బాబు జగ్జివన్ రామ్

**బాపట్ల – నవభూమి :** బడుగు జీవుల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జివన్ రామ్ అని గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి పేర్కొన్నారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జనసేన పార్టీ సీనియర్ నాయకుడు విన్నకోట సురేష్ పార్టీ కార్యకర్తలుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడిగా సంఘసంస్కర్తగా తన పరిపాలనలో అనేక విశేషమైన మార్పులు తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు పేదవాడికి అందే విధంగా కృషి చేసిన గొప్ప ఉప ప్రధానిగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షుడు గోట్టిపాటి శ్రీకృష్ణ,బాపట్ల టౌన్ నాయకులు కారుమూరి అంజనేష్,తాంద్ర రాధకృష్ణ,చిలకల సురేంద్ర, కామిశేటి సాయిబాబు,పసుపులేటి మహేష్, దాసరి వినోద్,సంగీత ఏసోభు, కంచర్లపల్లి నరేంద్ర,కోకి రాజశేఖర్ రెడ్డి, పడమటి ధర్మారావు,గరిగంటి శ్రీనివాసరావు,మడసాని బాలాజీ, సాయిన రాంబాబు,సురినేని రాజేష్,గురాళ్ళ రామారావు తదితరులు పాల్గొన్నారు.



### నెల్లూరులో జగ్జీవన్ రామ్

# శాశ్వత భవనాన్ని నిర్మించాలి

◆ సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పందింటి సుబ్బయ్య

**నెల్లూరు,ఏప్రిల్ 5,(నవభూమి)::**నెల్లూరు నగరంలోని ఎస్సీ కార్పొరేషన్ కాంప్లెక్స్ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ శాశ్వత భవనాన్ని నిర్మించాలని సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పందింటి సుబ్బయ్య డిమాండ్ చేశారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని.. నెల్లూరు నగరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో పందింటి సుబ్బయ్య మాదిగ,కాకి శ్రీనివాసులు సంయుక్త ఆధ్వర్యంలో జగజ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మరవలేనిదన్నారు. అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి ఉప ప్రధాని స్థాయికి చేరుకున్నారని జగ్జీవన్ రామ్ సేవలను కొనియాడారు.కేంద్ర మంత్రిగా జగ్జీవన్ రావ్ అనేక కీలక పదవులు చేపట్టారన్నారు.ఈ కార్యక్రమంలో గడ్డం శేఖర్,కాకుమాని



చెంచు రామయ్య,కుడుమల సుబ్బారావు,ఆనంద రావు,గురవయ్య,పంగిలి చిన్నయ్య,జీవీ కృష్ణయ్య,డానియేలు,సతీషు దాసు,వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు,పల్లాల సునీత,నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో నిఘా విభాగం విధులు కీలకం



**బాపట్ల - నవభూమి :** పోలీస్ శాఖలో నిఘా విభాగం విధులు కీలకమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు.శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా నిఘా విభాగ పోలీస్ అధికారులు,సిబ్బందితో ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు.నిఘా విభాగంలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ముందస్తుగా నిగూడ రహస్య సమాచారం సేకరించ వలసిన విధానం,వ్యవహరించ వలసిన తీరు తదితర విషయాల గురించి సమీక్షించి తగిన సూచనలు,మెళకువలు తెలియజేశారు.పోలీస్ శాఖ సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు,అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేయడానికి ముందస్తు సమాచారం వేగవంతంగా సేకరించడం కీలకమని ఎస్పీ తెలిపారు.ముందస్తు సమాచారం సేకరించడం వలన ఆదిలోనే నేరాలను అరికట్టి శాంతి భద్రతలను పరిరక్షించవచ్చునన్నారు.నిత్యం ప్రజలతో మమేకమై గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తులు, చెడునడత కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలన్నారు.అట్టివారు ఏదైనా నేరానికి పాల్పడే అవకాశం ఉందని గ్రహిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.జిల్లాలో ఎక్కడైనా పేకాట,కోడిపందాలు వంటి ఇతర అసాంఘిక కార్యకలాపాలు గురించిన ముందస్తు సమాచారం ఉన్నతాధికారులకు అందించాలన్నారు.ప్రతి ఒక్కరూ నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు.కచ్చితత్వంతో కూడిన సమాచారం వేగవంతంగా సేకరించి అందించాలన్నారు.ఎవరైనా విధులలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన,నిగూడ రహస్య సమాచారం సేకరించడంలో అలసత్వం వహించిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ,జిల్లా ఎస్.బి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ పార్టీ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**బాపట్ల - నవభూమి :** బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు బాపట్ల టౌన్ లోని వివేకానంద కాలనీ లోగల ఎంపీ పార్టీ కార్యాలయంలో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు రైల్వే బోర్డు సభ్యులు పఠాన్ రాజేష్ పార్టీ నాయకులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం, అంటరానితనం నిషేధం, జమీందారీ వ్యవస్థ రద్దు వంటి మౌలిక విషయాలను స్వాతంత్ర్యానికి ముందే ప్రజలకు పరిచయం చేసిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు.27 ఏళ్ల వయసులోనే శాసనమండలికి ఎన్నిక అయ్యి దేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా,రక్షణ మంత్రిగా,వ్యవసాయ, రైల్వే, పౌరసరఫరా మంత్రిగా పనిచేసి,52 ఏళ్ళు పార్లమెంటేరియన్‌గా దేశానికి ఎన్నో సేవలు అందించి అణగారినవర్గాల కోసం జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆవుల వెంకటేశ్వర్లు,దయారావు,భీమా లీలా కృష్ణ, చార్లెస్,సుబ్రహ్మణ్యం,నర్రా కొండలు,గవిని కొండలు, నక్క ప్రకాష్,కర్నేటి కొండలు,తోట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**బాపట్ల - నవభూమి :** డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బాపట్ల తహసిల్దార్ కార్యాలయంలో జాగ్జీవన్ రామ్ చిత్రపటానికి బాపట్ల తహసిల్దార్ సలీమా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ ఆమె మాట్లాడుతూ 1935లో హామండ్ కమిషన్ ముందు హాజరై మొదటిసారిగా అంటరాని వర్గాలకు ఓటుహక్కు కావాలని డిమాండ్ చేసిన దళిత యోధుడు జాగ్జీవన్ రామ్ అన్నారు.స్వాతంత్ర్య పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమంలో అత్యంత చురుకైన పాత్రవహించి 1942 ఆగస్టులో అరెస్ట్ అయినా స్వాతంత్ర సమరయోధుడు అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

### రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు



**బాపట్ల - నవభూమి :** దేశం గర్వించదగిన మహనీయుడు స్వర్గీయ బాబు జగజ్జీవన్ రామ్ అని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు.ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు,భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని ఓల్డ్ బస్టాండ్ సెంటర్‌లో రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, బహుజన సమాజ్ పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి నాయకులు గుదే రాజారావులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తాండ్ర మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ దేశ ఉప ప్రధానిగా చేసిన సేవలు ఎనలేనివి అని తెలియజేశారు.స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనటమే కాకుండా ఉప ప్రధానిగా వారి సమయంలో ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన గొప్ప మహనీయుని త్యాగాలను ప్రతి భారతీయుడు గుర్తించుకోవాలి అని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సైనికులతో పాటు,ప్రజాసంఘాల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**బాపట్ల - నవాభూమి :** బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మేనేజర్ పి.లక్ష్మయ్య ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.దేశ స్వాతంత్ర్యం కోసం,సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు.దేశానికి ఆయన చేసిన సేవలు నిరుపమానమన్నారు.దళితుల అభ్యున్నతికి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషిచేశారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేద్దాం చేయాలన్నారు.ఈ కార్యక్రమములో శానిటరీ ఇన్స్పెక్టర్ లు డి.శ్రీనివాసరావు,సి హెచ్.కరుణా,పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీరామనవమికి బెల్లం పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**దెందులూరు ఏప్రిల్ 5 నవభూమి :** దెందులూరు నియోజకవర్గంలో గ్రామ గ్రామాన ఘనంగా శ్రీరామ నవమి వేడుకలకు సర్వం సిద్ధం - శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 500 రామాలయాలకు పానకం నిమిత్తం 8 టన్నుల బెల్లం కానుకగా అందించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ అందించారు . ప్రజలకు మెరుగైన సుపరిపాలన అందించేదే రామరాజ్యమని, అటువంటి రామరాజ్యమే స్ఫూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పరిపాలన కొనసాగిస్తున్నారని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు తెలిపారు.శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని దెందులూరు నియోజకవర్గంలోని పెదపాడు, పెదవేగి, దెందులూరు, ఏలూరు రూరల్ మండలాల పరిధిలోని గ్రామాల్లో గల దాదాపు 500 రామాలయాల్లో జరగనున్న శ్రీరామ నవమి వేడుకల నిమిత్తం పానకం తయారీ కోసం మొత్తం ఎనిమిది టన్నుల బెల్లాన్ని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు ప్రత్యేకంగా అనకాపల్లి నుంచి తెప్పించి ఈరోజు ఉదయం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ప్రత్యేకంగా కేటాయించిన ఆటోలు, జీపులు, కార్ల వాహనాల ద్వారా బెల్లం ఆయా గ్రామాలకు చేరుకొని రామాలయాలకు అందించే విధంగా స్థానిక కూటమి నాయకులకు ప్రత్యేక బాధ్యతలు కేటాయించారు. ప్రతి రామాలయానికి 15 కేజీల బెల్లపు కుందె ఇవ్వాలని, భక్తులు ఎక్కువగా ఉండే ఆలయాలకు అదనపు బెల్లపు కుందె లు కూడా ఇవ్వాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు కూటమి నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ గత 5 ఏళ్ల వైసిపి పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారు అని, కూటమి ప్రభుత్వం వచ్చాక వారి కష్టాలు తొలగిపోయి జీవితాల్లో ఆనందాలు తిరిగి పొందుతున్నారు అని, వాటిలో భాగంగానే కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలు పండగలు కూడా ఎంతో ఆనందంగా, ఘనంగా నిర్వహిస్తున్నారని అన్నారు. వాటిలో భాగంగానే తమవంతుగా దెందులూరు నియోజకవర్గం లోని 500 రామాలయాలకు శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా పానకం తయారీ నిమిత్తం ఎనిమిది టన్నుల బెల్లాన్ని ప్రత్యేకంగా తెప్పించి ఆ రామాలయాలకు అందించడం జరిగిందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), బొప్పన సుధా, పెదపాడు మండల అధ్యక్షులు పెదపాడు మండల అధ్యక్షులు లావేటి శ్రీనివాస్, ఏలూరు రూరల్ మండల అధ్యక్షులు నంబూరు నాగరాజు, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ సహా పలువురు క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

### రోడ్లు సౌకర్యం కల్పించే వరకు

# దశలవారీగా ఆందోళన:సిపిఎం



**మాడుగుల ఏప్రిల్ 5 నవభూమి :** మాడుగుల : శంకరం పంచాయతీ లోని అసంపూర్తిగా నిలిచి పోయిన గ్రామాలైన,తాడి వలస , గోప్పూరు , రాయిపాలెం , రాజంపేట , వెలగలపాడు , కోత్తవలస , మామిడిపాలెం , గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించి కోత్తవలస , తాడివలస , గెడ్డలపై రెండు బ్రిడ్జిలు నిర్మించే వరకు గిరిజనులతో కలిసి దశల వారీగా ఆందోళన చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.వెంకన్న , మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి , జిల్లా కమిటీ సభ్యులు బి టి దోర పేర్కొన్నారు.శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు ఈ గ్రామాలకు రోడ్లు సౌకర్యం కల్పించాలని 9 కోట్ల ముప్పై లక్షల రూపాయల తో రోడ్లు బ్రిడ్జి లు నిర్మిస్తున్నట్లు నమ్మబలికి ఎన్నికల అయ్యి తోమ్మిది నెలలు అవుతున్న కనీసం పట్టించుకోలెదన్నారు.వర్షం వస్తే గెడ్డలు దాట లేక గర్భిణీ స్త్రీలను బాలింతలను డోలిలు కట్టి మోసుకు వస్తున్నారని తెలిపారు.పిల్లలు స్కూలుకు వెళ్ళలాన్న ముసలి వారు ఆసుపత్రి కి వెల్లాలన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గోట్టివాడ నుండి కోత్తవలస వెలగలపాడు గోప్పువూరు తాడి వలస మీదుగా రాయిపాలెం రాజం పేట మీదుగా క్రిష్ణంపాలెం తారురోడ్డు వరకు రోడ్డు సౌకర్యం కల్పిస్తే వందలాది మంది గిరిజనులకు రోడ్డు సౌకర్యం కల్పించవచ్చునని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ ఒక్క గ్రామం ఉన్న రోడ్డు సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం చేసిన నెరవేర లెదన్నారు. కూటమి ప్రభుత్వం లోని ,ఎమ్మెల్యే యంపి లు స్థానికులు కావకపోవడం ఇక్కడ గిరిజనులు సమస్యలు తెలియక పోవడం అవగాహన లేకపోవడం గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత సంవత్సరం కోత్తవలస గెడ్డ దాటలెక 108 వాహనం గెడ్డ దాటలేక అక్కడి అక్కడె చని పోయారని తెలిపారు.తాడివలస గెడ్డ దాటలేక గర్భిణీ స్త్రీ గెడ్డ లోనె ప్రశవించిందని తెలిపారు. వర్షకాలం వస్తే గెడ్డలు దాటలెక రోడ్లు సౌకర్యాలు లేక 108 ,104 వంటి సౌకర్యాలు పూర్తిగా ఉండటం లేదన్నారు.78 ఏళ్ల స్వతంత్రం లో తరాలు మారినా, తాతలు మారినా గిరిజనులు తలరాతలు మారడం లెదన్నారు.అడవి జంతువులకు ఉన్న విలువైన గిరిజనులకు లేదన్నారు.వెంటనే ఈ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని,లేకపోతే గిరిజనులతో కలిసి దశల వారీగా అందోళన చేస్తామని వారు స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో కె భవానీ పాల్గొన్నారు.

### బాబు జగ్జీవన్ రామ్‌ను

# ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి





**బాపట్ల - నవాభూమి :** గొప్ప సామాజిక సంఘసంస్కర్త,స్వాతంత్ర సమరయోధుడైన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు.డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల వసతి గృహంలో శనివారం జరిగింది.ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,బుడా చైర్మన్ శలగాల రాజశేఖర్ బాబు,ఆర్డీవో పి.గ్లోరియా తదితరులు పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు.జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థినీలకు జిల్లా సంయుక్త కలెక్టర్, శాసనసభ్యులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.బాబు జగ్జీవన్ రామ్‌ను ప్రేరణగా తీసుకుని విద్యార్థినీలు ముందుకు సాగాలని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు.ఎస్సీల నుంచి తొలి రాజకీయ నాయకుడు,భారత ఉప ప్రధానిగా ఎదిగిన గొప్ప వ్యక్తిగా ఆయన అభివర్ణించారు.మంత్రి పదవులను సమర్థంగా నిర్వహించారని,మంత్రిగా ఆయన పనిచేసిన కాలంలో హరిత విప్లవం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు.పేదరికం నుండి వచ్చిన జగ్జీవన్ రామ్ ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారని,భారత దేశ సంక్షేమ కొరకు ఎన్నో సంస్కరణలు చేశారన్నారు.బీహార్ రాష్ట్రంలో ఆయన పుట్టిన ఊరు సందర్శించి,ఆయన చరిత్ర తెలుసుకునే అవకాశం లభించిందని విద్యార్థినీలకు ఆయన వివరించారు.ఆర్థికంగా అత్యంత వెనుకబడిన సామాజికవర్గాలకు మేలు చేయాలనే ఉద్దేశంతో ప్రతినెల మూడో శుక్రవారం ఎస్టీలు,దివ్యాంగుల కొరకు ప్రత్యేక పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్నామని చెప్పారు.స్పెషల్ డ్రైవ్ ద్వారా జిల్లాలో మూడు వేల మందికి ఆధార్ కార్డులు,జనన ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందించామన్నారు.బాబు జగ్జీవన్ రామ్,అంబేద్కర్ సాధించిన విజయాలను భావితరాలకు వివరించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి కార్యక్రమాలను ప్రభుత్వ వసతి గృహాలలోనే నిర్వహించాలని ఉత్తర్వులు ఇచ్చిందన్నారు.ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలను ప్రభుత్వం దేవాలయాలుగా భావిస్తున్నందున ఇక్కడే నిర్వహిస్తామన్నారు.భారతమాత ముద్దుబిడ్డ జగ్జీవన్ రామ్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు.40 సంవత్సరాలు పార్లమెంటు సభ్యుడిగా, 34ఏళ్ల పాటు కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేసి చరిత్రలో నిలిచిన గొప్ప నాయకుడన్నారు.ఏ శాఖను కేటాయించినప్పటికీ తన ప్రతిభా పాటవాళ్లను చాటుకుని,ఉన్నత విలువలతో మంచి పాలన అందించారన్నారు.దేశ స్వాతంత్ర్యం కొరకు విరోచితంగా పోరాడిన యోధుడని ఆయన చెప్పారు.ఆయనలోని పోరాట పటిమ, ప్రతిభ పాటవాలను గుర్తించిన ఆనాటి ప్రభుత్వాలు క్యాబినెట్లో వివిధ పదవులను కేటాయించిందరన్నారు. ఆయన గొప్పతనాన్ని చాటి చెప్పడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలసి జాతీయ పండుగలా జరపడం సంతోషదాయకమన్నారు.యుద్ధము, హరిత విప్లవంలో విజయకేతనాన్ని ఎగరవేశారని తెలిపారు.అలాంటి వారిని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని వివరించారు.విద్యతోనే పేదరికాన్ని జయించవచ్చని చాటి చెప్పిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని బుడా చైర్మన్ శలగాల రాజశేఖర్ బాబు తెలిపారు.విద్య, ఆర్థిక రంగాలలో అడుగులు ముందుకు వేసినప్పుడే నిజమైన స్వాతంత్రం సాధించినట్లు అవుతుందన్నారు.రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసుకుని చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు.మీ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకునే అవకాశం విద్యతోనే సాధ్యమన్నారు.అంటరానితనం నిర్మూలనకు ఆయన బీజాలు వేశారన్నారు.సమన్యాయం అన్ని సామాజికవర్గాలకు వర్తించాలనే దిశగా జగ్జీవన్ రామ్ చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి.గ్లోరియా,జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ సాధికారత అధికారి రాజా దెబోరా,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఎస్.విజయమ్మ,ఎస్సీ,ఎస్టీ నాయకులు చారువాక,ఎన్.ధర్మానాయక్,జి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.





## నేడు శ్రీరామ నవమి నవమికి ముస్తాబైన శ్రీ సీతారాముల దేవాలయం

### శ్రీరామ నవమిలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందండి





**పెద్దకడబూరు ఏప్రిల్ 5 (నవభూమి) :** పెద్దకడబూరు మండల కేంద్రంలో స్థానిక బీసీ కాలనీలో వెలసిన శ్రీ సీతారాముల స్వామి దేవాలయం నేడు జరిగే శ్రీరామ నవమికి ఆలయ ధర్మకర్త మాజీ వీఆర్వో రామలింగారెడ్డి ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు.ఆలయ అర్చకులు శేషగిరి జ్యోషి సమక్షంలో దేవాలయాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు.ఆలయ ఆవరణాన్ని తోరణాలతో అందంగా తీర్చిదిద్దారు.శ్రీరామ నవమికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ధర్మకర్త రామలింగారెడ్డి తెలియజేశారు కావున గ్రామంలో ఉన్నటువంటి భక్తులు గ్రామ ప్రజలు పాల్గొనాలని ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పూజారులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మోద కొండమ్మ అమ్మవారి మాల ధరించిన భక్తులు





**మాడుగుల ఏప్రిల్ 5 నవభూమి :** మాడుగుల : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న గ్రామ దేవత ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి నూతనంగా మాల దారణ కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భాగంగా 25 మంది భక్తులు అమ్మవారి మాలలు ధరించారు.ఈ మాల దారణ కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు , ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ , గురు స్వామి వీరవిల్లి అగ్రహారం గ్రామానికి చెందిన పాలకుర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి సంజీవరావు మాట్లాడుతూ ఎవరైనా భక్తులు అమ్మవారి మాల ధరించాలని అనుకుంటే వారికి మాల ధారణ బట్టలు , అమ్మవారి మాలలు , ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.అలాగే గొల్లవిల్లి సంజీవరావు ప్రభావతి దంపతులు ఆర్థిక సహాయం తో సంజీవరావు తల్లితండ్రులు(గొల్లవిల్లి రామారావు వరహాలమ్మ) జ్ఞాపకార్థం మధ్యాహ్నం భిక్ష సదుపాయం కల్పించ నున్నారు. ముమ్మిన రమణ బాబు(ఎంపీటీసీ) పార్వతి దంపతులు , పడాల అప్పల నాయుడు ( మాజీ కోపరేటివ్ అధ్యక్షులు ) కృష్ణవేణి దంపతుల ఆర్థిక సహాయం తో రాత్రికి ఫలహారం సదుపాయం కల్పించనున్నారు.ఏప్రిల్ 5 నుంచి మే 5 వరకు నెల రోజులు మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుతుంది.ఈ కార్యక్రమం లో జాజిమొగ్గల చిరంజీవి , గెంజి రాజేష్ ఉప సర్పంచ్ , శానపతి గణేష్ , రాయపురెడ్డి కొండల రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బచ్పన్ పాఠశాల 12వ వార్షికోత్సవం






**అనంతపురం ఏప్రిల్ 05 నవభూమి :** బచ్పన్ అండ్ శ్రీ సాయి అకడమిక్ హైట్స్ స్కూల్ యొక్క 12వ వార్షికోత్సవానికి హృదయపూర్వక స్వాగతం. ఈ కార్యక్రమానికి ఆర్డిటి డైరెక్టర్ విశాల ఫెర్రర్ , రమణ , ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.గత 12 సంవత్సరాలు ఒక అందమైన ప్రయాణంగా మారింది. ఈ కాలంలో మన స్కూల్ విద్యార్థులలో విజ్ఞానం, సృజనాత్మకత , విలువలను పెంపొందించడంలో ఎంతో దోహదంచేసింది.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థుల సహకారంతోనే ఈ విజయం సాధ్యం అయింది. అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు.మా విద్యా విధానం, పాఠ్యపుస్తకాలు మాత్రమే కాకుండా జీవితాన్ని, విలువలను నేర్పించడంపై కూడా దృష్టి సారిస్తుంది. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యత ,సృజనాత్మకతను ప్రేరేపించడం మా లక్ష్యం. ఇలాంటి సారాంశాలతో విద్యార్థులు భవిష్యత్తులో సఫలత సాధించేందుకు సన్నద్ధమవుతున్నారు.ఇక మంచి వార్త రాబోయే అకడమిక్ సంవత్సరంలో మనం 4వ , 5వ తరగతులను కూడా ప్రారంభిస్తున్నాము. ఈ నిర్ణయం మా విద్యా సేవలను మరింత విస్తరించడమే కాకుండా, పిల్లలకు విద్యా ప్రయాణంలో కొనసాగించడానికి మరిన్ని అవకాశాలను అందిస్తుంది. మన స్కూల్ యొక్క కొత్త అడుగు, భవిష్యత్తులో మరింత మెరుగైన మార్గదర్శకత్వాన్ని అందించనుంది.ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రతీ వ్యక్తికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, మనం కలసి ఈ విజయం మరింత పటిష్టం చేసుకోవాలని కోరుకుంటున్నాను.